# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- సీఎం పాలనలో ఆదర్శంగా రాష్ట్రం
- నమ్మకం లేకనే ఇతర పార్టీలను వీడుతున్నరు
- మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారం మండలంలో చేరికల వెల్లువ



పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం, అక్టోబర్ 28 : విపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీపై నమ్మకం లేకనే ఆ ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో పెద్ద సంఖ్యలో చేరుతున్నారని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న పథకాలను చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముతమైన స్థానం కల్పిస్తామని మంత్రి అభయం ఇచ్చారు. శనివారం ఆయన ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయా గ్రామాల్లో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ఈ దేశానికి ఒరగబెట్టిందేమి లేదన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన నయవంచన చేసిందని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అధోగతి పాలయిందని విమర్శించారు. కానీ, స్వరాష్ట్రంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల కోసం సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి మేలు చేస్తున్నామని, అన్ని రంగాలను అభివృద్ధి చేశామని చెప్పారు. దేశంలోకెల్లా తమ ప్రభుత్వం 2 లక్షల 22 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఐటీ మంత్రి కేటీఆర్ చొరవతో 18 లక్షల ఉద్యోగాలు ప్రైవేట్ రంగంలో యువతకు దొరికి ఉపాధి పొందుతున్నారని చెప్పారు. కానీ, 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఉమ్మడి పాలన సమయంలో ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వ కేంద్రంలో కేవలం కార్పొరేట్ శక్తుల బాగు కోసం పని చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు బద్దం సుజాత, సాగంటి తార, కల్లెం గంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు ఎగ్గెల స్వామి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు పూస్కూరు జితేందర్‌రావు, మిట్ట తిరుపతి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫి, ఎంపీటీసీ సభ్యులు భూక్య సరిత రాజు నాయక్, మోతె సుజాత, ఉప సర్పంచులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, మెన్నేని వెంకటేశ్వర్ రావు, బొజ్జ మహిపాల్, మోతె అంజయ్య, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ మెన్నేని నర్సింగారావు, గుండా సత్యనారాయణ రెడ్డి, బద్దం లింగారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, గొడుగు మల్లయ్య, కనకం అంజయ్య, దుడ్డెల రమేశ్, అన్నమల్ల జలపతి, దుడ్డెల రవి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, గూడూరి లక్ష్మణ్, బద్దం తిరుపతి రెడ్డి, రాంబాబు, అన్నెడ మహిపాల్ రెడ్డి, నోముల గంగారెడ్డి, దాసరి స్వామి, గుజ్జుల మహేందర్ రెడ్డి, పెట్టెం ఆంజనేయులు, గుజ్జుల వెంకట్‌రెడ్డి, అంజయ్య, జంగిలి గట్టు స్వామి ఉన్నారు.

### పెద్దసంఖ్యలో చేరికలు

కమ్మర్‌ఖాన్‌పేటకు చెందిన యువకులు బీజేపీ నుంచి చేరారు. పత్తిపాక ఎక్స్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో నర్సింగాపూర్‌కు చెందిన బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొడుగు ప్రశాంత్ అధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు, బీజేపీకి చెందిన పత్తిపాక గ్రామ ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్, బంజేరుపల్లికి చెందిన గడ్డం ప్రభాకర్ రెడ్డి పార్టీలో చేరారు. ఎర్రగుంటపల్లిలో బీజేపీ నుంచి గ్రామ ఉప సర్పంచ్ దేవి రజిత, బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు దేవి మల్లేశం, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊట్ల రాజేశ్, కాంగ్రెస్ నుంచి మాజీ ఉప సర్పంచ్ జీల్ల కనకయ్య, వార్డు సభ్యులు ఒడ్నాల శిరీష, వొడ్నాల సాగర్, ఏదుల్ల కవిత- మల్లేశ్‌తో పాటు సుమారు 50 మంది ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు కొత్త మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల మల్లేశం అధ్వర్యంలో మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖిలావనపర్తిలో మంత్రి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించగా, ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్, బీజేపీల నుంచి మంత్రి సమక్షంలో చేరారు.



పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

# పెద్దపల్లి గడ్డ..గులాబీ పార్టీ అడ్డా

- మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరిలో వేసినట్లే
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/సుల్తానాబాద్ అక్టోబర్ 28: పెద్దపల్లి గడ్డ..గులాబీ పార్టీ అడ్డా అని..మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం అని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరిలో వేసినట్టేనని అన్నారు. శనివారం ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను పెద్దపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతే నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని చెప్పారు. సీసీరోడ్లు నిర్మించానని, అప్రోచ్ రోడ్లు వేయించానని పేర్కొన్నారు. నీటి సమస్యను పరిష్కరించానన్నారు. కానీ అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్, బీజేపీ నాయకులు అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఊర్లకు వచ్చే ఆ పార్టీల నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చేసిన పనులు, అందుబాటులో ఉంటున్న తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమారస్వామి, కన్వీనర్ కనికిరెడ్డి సతీశ్, మాజీ ఎంపీపీ బుద్దె రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు పోలోజు రమేశ్, ఆర్బీఎస్ గ్రామ కో -ఆర్డినేటర్ బోడకుంట మహేందర్, పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ బుద్దె కుమారస్వామి, మాజీ డైరెక్టర్ బోడకుంట నరేశ్, పెరుక సంఘం అధ్యక్షుడు గోపతి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు రాందేని స్వామి, నాయకులు సర్వర్, చింతం మొగిలి, పడాల మల్లయ్య, కనికిరెడ్డి సురేష్, నాగపురి పైడి, ఎలిగేడులో ఎంపీపీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కప్పల ప్రవీణ్, కవ్వంపల్లి బాపయ్య, కనుకుంట్ల చంద్రయ్య, గొస్కె తిరుపతి, సుల్తానాబాద్‌లో అమ్ముల భూమయ్య గెల్లు ముత్యాలు, గెల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### చేరింది వీరే..

ఓదెలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బియ్యాల ఐలయ్య, తీగల సదానందం, ముద్దసాని చేరాలు, ఎంబడి పోచాలు, ముద్దసాని రాజయ్య, దిడ్డిగి శంకరయ్య, రాందేని తిరుపతి, రాందేని స్వామి, రాందేని శ్రీనివాస్, రాందేని కొంరయ్య, రాందేని రమేశ్, దొంగరి రాకేశ్, రాందేని శ్రీనివాస్ ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొస్కె శంకర్, నాయకులు గొస్కె లచ్చయ్య, కవ్వంపల్లి లస్మయ్య, రాయపాక దుర్గయ్య, బెజ్జంకి రవి, గొస్కె రాజయ్య, గొస్కె స్వామి, జంగం శంకరయ్య, రాయపాక శ్రీనివాస్. సుల్తానాబాద్ యువ ఆత్మీయ సమ్మేళనంలో యాదవనగర్‌కు చెందిన చింతల వెంకటేష్, అనగండ శ్రీనివాస్, మోటం గణేష్, అనగండ రవి, అనగండ రమేష్, అనగండ నంబయ్య పార్టీలో చేరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- పార్టీలో 300 మంది చేరిక



మాట్లాడుతున్న మంథని బీఆర్స్ అభ్యర్థి పుట్ట మధూకర్

మల్హార్, అక్టోబర్ 28: ఎన్నికలు వచ్చాయంటే ఓట్ల కోసం కాంగ్రెస్సోళ్లు నోట్లు పంచిండ్లే కానీ ఏనాడు మన గురించి ఆలోచన చేయలేదని పెద్దపల్లి జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన తాడిచర్లలో శనివారం బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతు ఓట్ల సమయంలో డబ్బు కట్టలతో వచ్చే కాంగ్రెస్ నాయకులను తరిమి కొట్టాలన్నారు. మొన్నటి వరకు ప్రజలు సాయం కోసం కాంగ్రెస్ నాయకులను అభ్యర్థిస్తే తమ ప్రభుత్వం లేదని చెప్పిన వారికి ఇప్పుడు నోట్ల ఎక్కడి నుంచి వస్తున్నాయన్నారు. నోట్ల కట్టలతో ఇద్దరు అన్నదమ్ములు నియోజక వర్గంలో చెరో వైపు నాయకులను కొంటున్నట్లు ఆరోపించారు. ప్రజలకు ఓటు వజ్రాయుధమని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వారికి అవకాశం కల్పించాలన్నారు. సాయం అడిగితే తమ ప్రభుత్వం లేదని చెప్పే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.2014ఎన్నికల్లో తనను ఆదరించి ఎమ్మెల్యగా ఆశీర్వదిస్తే నాలుగేండ్లలో ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించామని, మండలన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. అయితే ప్రజల కోసమే పనిచేస్తున్నానని ఓర్వలేక 2018 ఎన్నికల సమయంలో తనపై అబండాలు, అపవాదులు వేసి ప్రజల నుంచి దూరం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పకుండా పార్టీ గ్యారంటి పథకాల గురించి చెప్పడం. హస్యాస్పదం అన్నారు. తన దగ్గర నోట్ల కట్టలు లేవని రాత్రి, పగలు ప్రజలకు సేవ చేయడమే తమకు తెలుసన్నారు. మండలానికి మల్హార్ అనే పేరు ఉన్నందున ఏనాడు మండల అభివృద్ధికి గత నలుభై ఏండ్లలో కాంగ్రెస్ నాయకులు కృషి చేసింది లేదన్నారు. తాను, తన కుటుంబం ఈ ప్రాంతంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక మ ందికి సాయం, సేవ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించి అవకాం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా సుమారు మూడు వందల మంది వివిధ గ్రామాలకు చెందిన. యువకులు పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్, పార్టీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ,మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి,సింగిల్ విండొ చైర్మన్ మల్కాప్రకాష్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, సర్పం చ్లు సత్తయ్య, రమేష్ ఎంపీటీసీ రావుల కల్పనమొగిళి, నాయకులు కోట రవి, తాజోద్దిన్, యాదగిరిరావు, బండి రాజయ్య, అయూబ్ఖాన్, హరీష్, రాజేశ్వర్రావు, సదానందం, మల్లేష్, సమ్మయ్య, రవి ఉన్నారు.

# ఓసీపీ-3ని సందర్శించిన డైరెక్టర్

- ఓబీ ఉత్పత్తిపై గుత్తేదారుకు దిశా నిర్దేశం



గుత్తేదారులతో మాట్లాడుతున్న డైరెక్టర్ శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 28: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టును సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) ఎన్‌వీకే శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఆర్జీ-1,2 ఏరియా జీఎంలు చింతల శ్రీనివాస్, ఎల్‌వీ సూర్యనారాయణలతో కలిసి వ్యూపాయింట్ ద్వారా ప్రాజెక్టులోని పని స్థలాలను పరిశీలించారు. వర్షాకాలం తగ్గుముఖం పట్టినందున బొగ్గు ఉత్పత్తి వేగవంతం చేసేలా పని స్థలాలను పెంపొందించుకోవాలని సూచించారు. యంత్రాల పని గంటలను పెంచడంతోపాటు అవసరమైన మరమ్మత్తులను వెంటవెంటనే చేయించి మనుగడలోకి తీసుకరావాలని సూచించారు. ప్రధానంగా ఓబీ ఉత్పత్తి వెలికి తీస్తున్న ఆర్‌వీఆర్-1 కంపెనీకి ఉత్పత్తి పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు. ఫేజ్-2 ఓబీ ఉత్పత్తి పనులను దక్కించుకున్న ఆర్‌వీఆర్-2 గుత్తేదారు త్వరితగతిన పనులు ప్రారంభించి ఓబీ ఉత్పత్తి పెంచాలని సూచించారు. రక్షణ సూత్రాల అమలుపై ఏలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఇక్కడ గని అధికారులు, సిబ్బంది ఉన్నారు.